## ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 28-04-2016**

కరీంనగర్ జిల్లా సిరిసిల్లకు చెందిన తారకరామ నగర్ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు స్వయంగా సేకరించిన రెండు వేల రూపాయల విరాళాన్ని ముఖ్యమంత్రి సహాయనిధికి పంపారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలకు తమ విరాళాలు ఉపయోగపడాలని ఆకాంక్షించారు. సమాజంలో అనాథలు, అభాగ్యులు, సరైన వర్షాలు లేక రైతులు పడుతున్న కష్టాలు చూసి చలించామని విద్యార్థులు అభిప్రాయపడ్డారు.

రూ. రెండు వేల డి.డి.ని, విద్యార్థుల అభిప్రాయాలతో కూడిన లేఖను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎ. భారతి ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావుకు పంపారు. సిరిసిల్ల విద్యార్థులు ప్రదర్శించిన సామాజిక స్పృహ అందరికీ ఆదర్శప్రాయమని ఈ సందర్భంగా సీఎం అన్నారు.

**సిపిఆర్ఓ టు సిఎం**